## వీరశైవ లింగాయత్ సమాజానికి
# స్మశాన వాటిక స్థలం కేటాయించండి

- **వీరశైవ లింగాయత్ అధ్యక్షుడు ఆర్.మల్లికార్జున స్వామి**

**మేడ్చల్, జూన్ 16 (ఆంధ్రప్రభ) :** మేడ్చల్ మున్సిపల్ పట్టణంలో నివసిస్తున్న వీరశైవ లింగాయత్ సమాజానికి స్మశాన వాటిక స్థలాన్ని కేటాయించాలని మేడ్చల్ ఎమ్మెల్యే మాజీ మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డికి వీరశైవ లింగాయత్ సమాజ అధ్యక్షులు ఆర్.మల్లికార్జున స్వామి వినతి పత్రాన్ని అందజేసినట్టు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడ్చల్ మున్సిపల్ పట్టణంలో వీరశైవ లింగాయత్ కులస్తులు సుమారు 2000 నుండి 3000 వరకు నివసిస్తున్నారని 200 నుండి 250 కుటుంబాలు ఉన్నాయని వీరశైవ లింగాయత్‌లలో ఎవరైనా చనిపోతే స్మశాన వాటిక లేదని అందుకోసం వీరశైవ లింగాయత్ సమాజానికి స్మశాన వాటిక స్థలాన్ని కేటాయించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేకు తెలియజేసినట్లు ఆయన చెప్పారు. ఈ నేపథ్యంలో వీరశైవ లింగాయత్లలో ఎవరైనా చనిపోతే కాష్టం కాకుండా కూర్చి పెట్టడం ఆనవాయితీగా వస్తుందని, సాంప్రదాయ ప్రకారం పూర్తి పెట్టడం వలన ఆత్మశాంతి కలుగుతుందని మల్లికార్జున స్వామి వెల్లడించారు. గతంలో వీరశైవ లింగాయత్ సమాజానికి స్మశాన వాటిక స్థలం కేటాయించాలని 5 ఫిబ్రవరి 2019 మేడ్చల్ తహసీల్దార్‌కు,16 ఆగస్టు 2023లో జిల్లా కలెక్టరేట్‌తో పాటు మేడ్చల్ మున్సిపల్ చైర్‌పర్సన్‌లకు వినతి పత్రాలను సమర్పించిన ఫలితం లేకుండా పోయిందని మల్లికార్జున స్వామి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 343 డంపింగ్ యార్డ్, గౌడవెల్లి రోడ్డులోని రైల్వే ట్రాక్ సమీపంలో 4 ఎకరాల భూమి ఉందని తెలిసిందని ఆయన ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. మేడ్చల్ మున్సిపల్ పట్టణంలోని వీరశైవ లింగాయత్ సమాజానికి స్మశాన వాటిక స్థలం కనీసం ఒక ఎకరం కేటాయించాలని ఎమ్మెల్యేకు ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండీ అలీ, వీరశైవ లింగాయత్‌లు డి.రాజమౌళి, ఎం.సిద్ధిలింగయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే మల్లారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఆర్.మల్లికార్జున స్వామి

## ముస్లిం ప్రాతినిధ్యాన్ని పక్కన పెట్టిన
# రేవంత్ రెడ్డి ప్రభుత్వం

- **రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మొహమ్మద్ వసీమ్**



మొహమ్మద్ వసీమ్ (ఫైల్)

**బొంరాస్ పేట్, జూన్ 16 (ఆంధ్రప్రభ) :** తెలంగాణలోని కాంగ్రెస్ నేతృత్వంలోని సుధీర్ఘ పాలనలో ముస్లిం ప్రాతినిధ్యాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం పక్కన పెట్టిందని మైనారిటీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మొహమ్మద్ వసీమ్ అన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిమ్ కనీస ప్రాతినిధ్యాన్ని గౌరవిస్తూ ముగ్గురు ముస్లిం నేతలను మంత్రివర్గంలోకి తీసుకుందన్నారు. ఆ రాష్ట్రంలో కాంగ్రెస్‌ను అధికారానికి చేర్చడంలో ముస్లిం వర్గాలు పోషించిన పాత్ర గొప్పదని కొనియాడారు. అదే తీరుగా 2023 సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ కాంగ్రెస్ విజయం సాధించడానికి ముస్లింల పూర్తి మద్దతు కీలకమైందని రాష్ట్ర వ్యాప్తంగా అనేక మత, సామాజిక సంస్థలు, విద్యార్థి సంఘాలు బహిరంగంగా కాంగ్రెస్‌కు అనుకూలంగా జెండా ఊపాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక మంత్రివర్గం, తర్వాత రెండవ విస్తరణ చేసినప్పటికీ, ఒక్క ముస్లిం నేతకైనా మంత్రి పదవి దక్కలేదని అన్నారు. రాష్ట్ర కేబినెట్‌లో తక్షణమే ముస్లిం ప్రాతినిధ్యం కల్పించి రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టలని ఆయన డిమాండ్ చేశారు. లేని యెడల రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ఉద్యమాలు, సన్నాహకాలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలకు
# ఆకర్షితులై బీజేపీలో చేరికలు

- **కోల బాలరాజు యాదవ్**



బీజేపీ కండువా కప్పి పార్టీలో చేర్చుకుంటున్న అధ్యక్షుడు బాలరాజు

**కీసర, జూన్ 16 (ఆంధ్రప్రభ) :** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై భాజపాలో చేరుతున్నారని కీసర మండల భాజపా అధ్యక్షుడు కోల బాలరాజు యాదవ్ అన్నారు. కీసర మండల కేంద్రంలో సోమవారం భాజపా అధ్యక్షుడు కోల బాలరాజు యాదవ్ ఆధ్వర్యంలో కీసర దాయరకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బాలరాజు యాదవ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీజేపీలో చేరుతున్నారని అన్నారు. అనంతరం 192వ బూత్ అధ్యక్షునిగా పాపయ్య యాదవ్‌ను నియమించారు. ఈ కార్యక్రమంలో భాజపా సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, రాగుల అశోక్ ముదిరాజ్, మండల ప్రధాన కార్యదర్శులు నల్ల వెంకట్ రెడ్డి, అబ్రబోయిన నాగరాజ్, కొండల్ రెడ్డి, శివరామకృష్ణ, శివకుమార్, సుధాకర్ రెడ్డి, నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఐఐటి నీట్ ప్రవేశ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు
# సాధించిన స్ఫూర్తి విద్యార్థులు

- **కరస్పాండెంట్ కమలాకర్ రెడ్డి**

**మేడ్చల్, జూన్ 16 (ఆంధ్రప్రభ) :** మేడ్చల్ మున్సిపల్ పట్టణంలోని స్ఫూర్తి జూనియర్ కళాశాలలో చదివిన విద్యార్థులు ఐఐటి..నీట్ ప్రవేశ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ కమలాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో నిర్వహించే ఐఐటి, నీట్ ప్రవేశ పరీక్షల్లో మేడ్చల్ మున్సిపల్ పట్టణంలోని స్ఫూర్తి జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించి సత్తా చాటిన ట్లు ఆయన చెప్పారు. ఈ నేపథ్యంలో 2024,2025వ విద్యా సంవత్సరంలో స్ఫూర్తి జూనియర్ కళాశాల నుండి ఇంటర్మీడియట్ ఎంపీసీ పూర్తి చేసి ఐఐటి జేఈఈ మెయిన్స్ ఫర్ ప్రవేశ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి 826వ ర్యాంక్‌తో మేడ్చల్ మండలం రాజ బొల్లారం తండాకు చెందిన కరంతోడు బబ్లు నాయక్ ఐఐటి ఖరగ్ పూర్‌లో మొదటి ప్రయత్నంలోనే సీటు సాధించినట్లు కమలాకర్ రెడ్డి తెలియజేశారు. అదే విధంగా కళాశాలలో బైపిసి గ్రూప్ తీసి పూర్తిచేసుకుని నీట్ ప్రవేశ పరీక్షల్లో శ్రీవైష్ణవి, శ్రీనిధి, ఎస్.వైష్ణవి, విష్ణు వర్ధన్ రెడ్డిలు ఉత్తమ ప్రతిభ కనబరిచి మంచి ర్యాంకులను సాధించినట్లు ఆయన వెల్లడించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థులను వారి తల్లి దండ్రులను కళాశాల యాజమాన్యం ఘనంగా శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేసినట్లు కమలాకర్ రెడ్డి చెప్పారు. ఈ సందర్భంగా కళాశాల కరాస్పాండెంట్‌తో పాటు ప్రిన్సిపాల్ దేవరాజ్‌లు మాట్లా డుతూ మేడ్చల్ మున్సిపల్ పట్టణంలోని స్ఫూర్తి జూని యర్ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో నిర్వహిం చే ప్రవేశ పరీక్షల్లో ఐఐటితో పాటు నీట్ ప్రవేశ పరీక్షల్లో మంచి ర్యాంకులు సాధించడం అభినందనీయమని వారు తెలియజేశారు. కళాశాల యాజమాన్య సభ్యుల కృషితో అధ్యాపకుల ఉత్తమ బోధనతో విద్యార్థుల పట్టుదలతో ఇలాంటి గొప్ప ర్యాంకులను సాధించినట్లు కమలాకర్ రెడ్డి స్పష్టం చేశారు. మేడ్చల్ మున్సిపల్ పట్టణంలో ఇలాంటి ర్యాంకులు సాధించడం స్ఫూర్తి కళాశాలకే సాధ్యమైందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్య సభ్యులు మంజుల ప్రకాష్, గణేష్, రామ్ శంకర్, సత్యనారాయణ, అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను శాలువాలతో సత్కరిస్తున్న కళాశాల యాజమాన్యం

## మేడ్చల్ మున్సిపల్ బీజేపీ పట్టణ
# నూతన కార్యవర్గం ఎన్నిక



మేడ్చల్ మున్సిపల్ పట్టణ బీజేపీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్న అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్

- **మున్సిపల్ పట్టణ బీజేపీ అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్**

**మేడ్చల్, జూన్ 16 (ఆంధ్రప్రభ) :** మేడ్చల్ మున్సిపల్ పట్టణ బీజేపీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందని మున్సిపల్ పట్టణ బీజేపీ అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్ పేర్కొన్నారు. మేడ్చల్ మున్సిపల్ పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శులుగా జాకట ప్రేమ్ దాస్, కానుకంటి వంశీ విజయ్ వంజరి, పట్టణ బీజేపీ ఉపాధ్యక్షులుగా సర్వేశ్వర్ రెడ్డి, మైసరి రాజు (విశ్వేశ్వర్), పెంజర్ల మల్లేష్ యాదవ్, కోశాధికారిగా తాళ్ల పల్లి ఉపేందర్ గుప్తా, కార్యదర్శులుగా బండి విష్ణు గౌడ్, బొక్క సురేందర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా దోసడి రామచంద్రారెడ్డి, దగ్గు రాజు, డి.సాయి, వెంకటేష్ ముదిరాజ్, నవీన్, సాటి వెంకట శ్రీనివాస్ వంజరి, జాకట బాలకృష్ణ శ్రీపాల్ రెడ్డి, నర్సింగ్, దశరథ, శోభా రెడ్డి, పద్మాక్షి, శ్రీమాన్ గౌతమ్‌లను ఎన్నుకున్నట్లు ఆమె చెప్పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 సంవత్సరాల సుపరిపాలన నేపథ్యంలో దేశం అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. రాబోయే రోజుల్లో ఎలాంటి ఎన్నికలకైనా మేడ్చల్ మున్సిపల్ పట్టణ బీజేపీ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని శైలజ హరినాథ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు పాతూరి ప్రభాకర్ రెడ్డి, ఎల్లంపేట్ గౌరారం జగన్ గౌడ్‌లు ముఖ్య అతిథిగా విచ్చేసిన రవీందర్ గౌడ్, హేమలత రెడ్డి, కొండం ఆంజనేయులు ముదిరాజ్, ఈశ్వర్ కూర్మ, రాగం అర్జున్, పోతు బాబు రెడ్డి, నరేందర్, మామిళ్ళ నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.


# కనబడుట లేదు



నేనావత్ లక్ష్మణ్

నేనావత్ లక్ష్మణ్ (40) నివాసం : వెంకటాపూర్ తాండ, మండలం : వికారాబాద్, జిల్లా : వికారాబాద్, 10-06-2025 ఇంటి నుండి బయటకు వెళ్ళి తిరిగి రాలేదు. ఈ విషయమై వికారాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది. నల్లటి వెంట్రుకలు, చామనచాయ కలిగిన వ్యక్తి ఆచూకీ తెలిసిన వారు 7989999615 పై నెంబర్‌ను సంప్రదించగలరు. వికారాబాద్ పిఎస్ నెం.08146-253433 నెంబర్‌కు సమాచారం ఇవ్వగలరు.

ఇట్లు
ఎన్.శారద భర్త ఎన్.లక్ష్మణ్
వెంకటాపూర్ తాండ, మండలం : వికారాబాద్,
7989999615

## శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ-110025 సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా ఉ॥11.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరి యు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

**వేలం తేది : 26-06-2025న ఉ॥11.00గం॥లకు**

| క్ర.సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు |
|---|---|---|---|
| 1 | జూబ్లీహిల్స్ | 103942515170 | దామగల్ల రాము |
| 2 | జూబ్లీహిల్స్ | 103942514971 | కె.శ్రీనివాస్ |
| 3 | జూబ్లీహిల్స్ | 103942515018 | బర్లపల్లి కె.రెడ్డి |

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్